# నా వ్యాపారం ఎలా ఉండబోతోంది?

పేరు: యం. ఎల్. షాలిని
పుట్టిన తేది: 5-12-1985
పుట్టిన సమయం: ఉదయం 8-40 ని॥లు
పుట్టిన ఊరు: గుంటూరు
ప్రశ్న: మేడమ్ గారికి! నా జాతకం ప్రకారం గవర్నమెంటు ఉద్యోగమా! ప్రైవేటు ఉద్యోగమా? ఏదైన వృత్తిలో ఎప్పుడు నుండి స్థిరత్వం వస్తుంది? వివరంగా తెలుపగలరు?

-షాలినీ, గుంటూరు

నీకు 2012 దాకా శని కొంత ఇబ్బందికరంగా ఉంది. 2011 నవంబర్ దాకా ఏలినాటి శని నడిచింది. దాని వలన స్థిరత్వం లేదు. గవర్నమెంటు అవకాశాలు ప్రస్తుతం చాలా తక్కువ బాగా శ్రమపడాల్సి ఉంది. 2014-15 మధ్య మంచి వృత్తి మార్పుకి అవకాశం ఉన్నది. నీవు క్రింది పరిహారాలు బాగా పాటించు

1. కెంపు, పుష్యరాగం కలిపి రెండు కెరెట్స్‌పైన కుడిచేతి వుంగరం వేలికి ధరించాలి
2. ప్రతి బుధవారం సత్యనారాయణ స్వామి లేదా వేంకటేశ్వర స్వామి దేవాలయానికి కనీసం 17 వారాలు వెళ్ళాలి.
3. ఎట్టి పరిస్థితులలో నీవు వుండే గదికానీ, మీ ఇల్లుకానీ 'ఉత్తరం' కాకుండా జాగ్రత్త పడాలి.
4. చంద్రునికి, గురునికి, శనికి బాగా జపం చేయించాలి. క్రింది శ్లోకం నిత్యం ఒక గంటకు పైగా పఠించాలి
5. శ్రీ రాజమాతంగ్యై నమః (1108 సార్లు)
6. మానసిక క్రమశిక్షణ చాలా అవసరం
7. మెడిటేషన్ కూడా చెయ్యాలి
8. మధ్యవర్తులను నమ్మరాదు
9. తూర్పు దిక్కు అన్ని విధాల మంచిది

★★★

డా॥ పద్మజారాణి గారికి నమస్కారం. నాపేరు వై. కిషోర్, పుట్టినతేది: 27-06-1979. పుట్టిన సమయం: రాత్రి 9-30 ని॥. జన్మస్థలం: కందుకూరు (ప్రకాశం జిల్లా) ప్రశ్న: నాకు 2007లో వివాహమైనది. 2008 జూలై నెలలో ఒక బాబు పుట్టాడు. 2009 నుండి నా కొడుకు, భార్య అత్తవాళ్లింట్లో ఉంటున్నారు. కారణం... చిన్న చిన్న మనస్పర్థలే. నేను, నా భార్య, కొడుకులతో సంతోషంగా జీవితం గడపగలనా? దయచేసి పరిష్కారం సూచించగలరు.

- వై. కిషోర్, ఆదిలాబాద్

జ కిషోర్ గారు... మీ వేదన సంపూర్ణంగా అర్థం అయ్యింది. అయ్యింది మీకు ఏలినాటి శని, అర్ధాష్టమ శని మొదలైన వానివల్ల ఈ పరిస్థితి కనపడుతోంది. ఈ క్రింది పరిహారాలు పాటిస్తే మనస్పర్థలు తొలగి ఆనందకరమైన జీవితం గడుపుతారు.

*"శ్రీరామచంద్రః శ్రితపారిజాతః సమస్త*
*కళ్యాణ గుణాభిరామః*
*సీతాముఖాంభోరుహ చంచరీకః నిరంతరం*
*మంగళమాతనోతు*
*హే గౌరీ శంకరార్ధాంగి యధాత్వం శంకర*
*ప్రియే తథా మాం పురు కళ్యాణి కాంత*
*కంతాం సదుర్లభాం"*

ఈ శ్లోకాన్ని 1108 సార్లు పఠించాలి. వీటితోపాటు...

1. దక్షిణముఖం గలం ద్వారం పనికిరాదు (అది అద్దె ఇల్లయినా, అమ్మానాన్నలదైనా) మారండి. అమ్మ ఇల్లయితే... "చింతామణి గృహం తస్థా శ్రీమన్నారాయణ" నిత్యం గంట పాటు పఠించండి.
2. పగడం వుంటే తీసెయ్యండి.
3. వీలైతే డైమండ్‌ను ఎడమచేతి మధ్యవేలికి ధరించండి (11 సెంట్స్).
4. ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన చాలాచాలా అవసరం (కనీసం 7 వారాలు).

★★★

జ్యోతిష్యం ప్రకారం ప్రస్తుతం నాకు ఇప్పుడు ఏరాశి వచ్చును. నక్షత్రం వచ్చును. ఇప్పుడు ఏ దశ నడుస్తోంది. నాకు శని దశ ఏ స్థానంలో ఉన్నది. గురువు ఏ స్థానంలో ఉన్నాడు. నాకు యోగదశ ఎప్పుడు ఉన్నది. ఇత్యాది విషయాలు వివరంగా తెలుపగలరు. అలాగే ఏ రత్నం ధరించాలో కూడా తెలపండి.
పేరు: పి.ధనశంకర్.
పుట్టినతేది: 07-04-1960
రోజు: గురువారం
సమయం: కరెక్టుగా తెలియదు (ఉదయం 7-30 ని॥)
జన్మస్థలం: నంద్యాల, కర్నూలు జిల్లా
కోరుకున్న సంఖ్య: 9

- పి.ధనశంకర్, నంద్యాల

మీది ఆశ్లేష నక్షత్రం, కర్కాటకరాశి, నడిచే దశ కుజదశ, అంతర్ద శ శని. గురుడు 9లో (భాగ్యంలో) వున్నారు. మీ జాతకం సంపూర్ణంగా తెలుసుకోవా లంటే వ్యక్తిగతంగా కలవాలి. పత్రికాముఖంగా జాతక చక్రం పూర్తిగా వివరించడం కుదరదు.

**పరిష్కారాలు:**

★ పచ్చిమం పనికిరాదు
★ కెంపు, పుష్యరాగం ధరించాలి (కుడిచేతి రింగ్‌వేలికి)
★ శని, గురు, కుజ జపం (శనివారం) చేయాలి.
★ తూర్పు, ఈశాన్యం మంచి దిక్కులు
★ అతి ముఖ్యంగా అవతలి వారిని అర్థం చేసుకుని జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరం ఈ రెండున్నర సంవత్సరాలు అత్యవసరం.



డా. ఈదుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................
పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ......................
పుట్టిన వూరు (మండలం) : ............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024*
sunday@suryaa.com

## శతమానం భవతి



23-01-2012న మూడవ పుట్టిన రోజు జరుపుకున్న మా గారాలపట్టి **జాయ్ స్టీఫెన్** ఇలాంటి పుట్టినరోజులెన్నో జరుపుకుంటూ... ఆయురారోగ్యాలతో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ... దీవెనలతో...

*తల్లిదండ్రులు: తెనాలి రత్నకుమారి, మధుబాబు, జన్మస్థలం: హైదరాబాద్*